MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 115 | శనివారం 15 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 3/-




## 100 ఏళ్లు స్వాతంత్ర్యం నాటికి

# ఏపీని నెంబర్ 1 చేద్దాం

ఆ మేరకు సంకల్పంతో పనిచేద్దాం!

90 ఏళ్ల పోరాట ఫలమే స్వాతంత్ర్యం

మహాత్మా గాంధీ అహింసను ఆయుధంగా మార్చారు

సుభాష్ చంద్రబోస్ ధైర్యాన్ని దేశభక్తికి ప్రతీక చేశారు

భగత్ సింగ్ యువతలో విప్లవ స్ఫూర్తిని రగిలించారు

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు





**(అంకుశం, అమరావతి, ఆగస్టు 15):**

స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యే 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని నెంబర్ 1 చేయాలనే సంకల్పంతో పనిచేద్దాం అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ దేశం మనకు హక్కుల్ని ఇచ్చింది... గుర్తింపు తెచ్చింది... గౌరవం తీసుకొచ్చింది.. అని అన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ రోజు మనందరం జాతీయ జెండా కింద నిలబడ్డాం...ఈ జాతీయ జెండా మన స్వాతంత్ర్యానికి ప్రతీక. మనకు స్వాతంత్ర్యం అంత తేలికగా రాలేదు... ఒక్కరోజులో రాలేదు. ఒక్కరి పోరాటంతో రాలేదు. ఎన్నో దశాబ్దాల పోరాటం... ఎన్నో తరాల ఉద్యమం... ఎందరో మహనీయుల బలిదానం... ఎందరో అమరవీరుల ప్రాణత్యాగం... మనకు స్వాతంత్ర్యాన్ని అందించాయి. మహాత్మా గాంధీ అహింసను ఆయుధంగా మార్చారు. సుభాష్ చంద్రబోస్ ధైర్యాన్ని దేశభక్తికి ప్రతీక చేశారు. భగత్ సింగ్ తన ప్రాణాన్ని దేశం కోసం అర్పించి యువతలో విప్లవ స్ఫూర్తిని రగిలించారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దేశాన్ని ఐక్యం చేశారు. అంబేద్కర్ మనకు రాజ్యాంగాన్ని అందించారు. తెలుగు నేల కూడా స్వాతంత్ర్య సమరంలో తనదైన ముద్ర వేసింది. అల్లూరి సీతారామరాజు పోరాటం... పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండా మన తెలుగు నేలకు గర్వకారణం. విద్యార్థి తన నైపుణ్యంతో ఆవిష్కరణలు సాధించాలి. ఒక వ్యక్తిగా మీ ఆలోచన చిన్నదిగా అనిపించవచ్చు...కానీ కోట్లాది మంది భారతీయులు కలిస్తే అది దేశ సంకల్పం అవుతుంది. అందరం ఒక కొత్త స్వప్నాన్ని సాకారం చేయాలి. అదే వికసిత్ భారత్ 2047...స్వర్ణాంధ్ర 2047. - మిగతా 2లో







## మహానుభావుల త్యాగఫలం వల్లనే

# దేశానికి స్వాతంత్రం

విజయవాడఎంపీ కేశినేని చిన్ని

కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని చిన్ని




**అంకుశం న్యూస్ విజయవాడ ఆగస్టు 15**

ఎన్టీఆర్ జిల్లాలో80 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని విజయవాడ గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్( ఎంపీ కార్యాలయం) నందు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని) ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ను ఆవిష్కరించారు... ఈ సందర్భంగా ఎంపి కేశినేని చిన్ని మాట్లాడుతూ ముందుగా దేశ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎందరో మహానుభావుల త్యాగఫలం ఈరోజు ఈ దేశానికి స్వాతంత్రం లభించిందని బ్రిటిష్ వారి కబంధహస్తాల నుండి ఈ దేశ స్వాతంత్ర కోసం పోరాడిన ప్రతి ఒక్క స్వాతంత్ర సమరయోధుడు పోరాటాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఎంపీ చిన్ని అన్నారు వారి స్ఫూర్తితో ప్రజలందరికీ మేలు చేసేలా అనేక కార్యక్రమాలను ఎన్డీఏ రూపొందించి అమలు చేస్తుందని అన్నారు ప్రధాని మోడీ సీఎం చంద్రబాబుల సారధ్యంలో ఏపీ అభివృద్ధిలో పరుగులు పెడుతుందని తెలియజేశారు 2047 వికసిత్ భారత్, వికసితి ఏపీ లక్షణాలు ముందుకు సాగుతున్నామని భవిష్యత్తులో మరింతగా ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే విధంగా స్వాతంత్ర సమరయోధుల ఆశయ సాధన లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు ఇటువంటి మంచి సంకల్పంతో తాను కూడా ప్రజలకు ఎల్లప్పుడూ తన పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరికీ అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో తూమాటి ప్రేమ్ నాథ్, తదితరులు పాల్గొన్నారు..



## తిరుమలలో రద్దీ ఎక్కువగా ఉంది

- భక్తుల పరిస్థితిని గమనించి రావాలి: టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు
- భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్న టీటీడీ చైర్మన్
- వారాంతపు సెలవులతో తిరుమలకు పోటెత్తిన భక్తులు

## ప్రపంచానికి నాయకత్వం వహించే

# దిశగా భారత్

కాకినాడలో జెండా ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం పవన్

**కాకినాడ**

బలమైన, సమర్థ దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందన్నారు. వికసిత్ భారత్ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ తనదైన పాత్ర పోషిస్తోందని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో పవన్ కల్యాణ్ పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక తరం స్వాతంత్ర్యం కోసం పోరాడితే.. ఒక తరం స్వాతంత్ర్యాన్ని కాపాడిందన్నారు. ల బలమైన, సమర్థవంతమైన దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందని అన్నారు.



## అమరావతిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**(అంకుశం, అమరావతి, ఆగస్టు 15):**



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని నేలపాడులో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు, భద్రతా బలగాలు ప్రదర్శించిన పరేడ్‌ను తిలకించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవాతు, శకటాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ విభాగాల ప్రదర్శనల్లో ప్రతిభ కనబరిచిన బందాలకు బహుమతులు అందజేశారు. ఉత్తమ అమర్ కాంటింజెంట్ గా ఏపీఎస్పీ, కర్నూలు కు రెండో స్థానం, రెండో ఉత్తమ ఆరమ్డ్ కాంటింజెంట్ గా కర్ణాటక స్టేట్ స్పెషల్ పోలీస్, ఉత్తమ అన్‌ఆరమ్డ్ కాంటింజెంట్ గా ఏపీ సోషల్ వెల్ఫేర్, రెండో ఉత్తమ అన్‌ఆరమ్డ్ కాంటింజెంట్ గా ఎన్‌సీసీ బాలికల బందం, కన్సొలేషన్ బహుమతిగా సైనిక్ వెల్ఫేర్ లకు లభించాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర అభివద్ధి మరియు సంక్షేమ రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్న అడుగులను వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన నిర్వహించారు. భాషా, సాంస్కృతిక శాఖ, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ, రెవెన్యూ శాఖ, అటవీ శాఖ, పర్యాటక శాఖ, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఇంధన శాఖ, రవాణా శాఖ, ఏపీఎస్‌ఆర్టీసీ, మహిళలు, శిశు, దివ్యాంగులు, వద్ధుల సంక్షేమ శాఖ, ఉద్యాన శాఖ, - మిగతా 2లో

# సెంట్రల్ యూనివర్సిటీలో కొత్త కోర్సుల ప్రారంభం ఉపకులపతి ఆచార్య ఎస్. ఎ. కోరి






### ఉత్సాహభరితంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు - - కొత్త కోర్సులను ప్రకటించిన ఉపకులపతి

**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ ఆగస్టు 15** ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జంతులురులోని జ్ఞానసీమ ప్రాంగణంలో ఉపకులపతి ఆచార్య ఎస్. ఎ. కోరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆచార్య కోరి మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం మూడు కొత్త కోర్సులను ప్రారంభించిందని తెలిపారు. రసాయన శాస్త్రం, జీనోమిక్ సైన్సెస్‌లో ఎం.ఎస్‌సి. కోర్సులతో పాటు ఎం.సి.ఏ.ను ప్రారంభించినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు ఈ కోర్సుల్లో ప్రవేశం కోసం పోటీపడుతున్నారని పేర్కొన్నారు. గత ఏడాది కూడా అంతః శాస్త్రీయ అభ్యసనం, పరిశోధన, అభివృద్ధి చెందుతున్న రంగాలకు విశ్వవిద్యాల యం విశేష ప్రాధాన్యాన్ని ఇచ్చిందని తెలిపారు. "కృత్రిమ మేధ, ఆర్థిక అవగాహన, పరిశోధనా పద్ధతులు, సమాచార విశ్లేషణ, అకడమిక్ రచన, ఇతర సమకాలీన అంశాలకు సంబంధించిన కార్యక్రమాలు విద్యార్థులు, పరిశోధకులు కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి, మారుతున్న విద్యా, వృత్తిపరమైన పరిసరాలతో అనుసంధానమ య్యేందుకు అవకాశాలను కల్పించాయి. అధ్యాపక అభివృద్ధి కార్యక్రమాలు, పరిశోధనకు సంబంధించిన కార్యశాలలు, సదస్సులు, ఇతర శాస్త్రీయ కార్యక్రమాల్లో భాగస్వామ్యం ద్వారా విశ్వవిద్యాలయ విద్యా వాతావరణం మరింత సుసంపన్నమైంది" అని విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బందిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ఆచార్య కోరి పేర్కొన్నారు. ఈ సంవత్సరం జూలై 1న విశ్వవిద్యాలయం, తొలి స్నాతకోత్సవాన్ని నిర్వహించడం ద్వారా ఒక చారిత్రాత్మక విజయాన్ని సాధించిందన్నారు. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి, విశ్వవిద్యాలయ విజిటర్, ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా విచ్చేశారన్నారు. ఆమె రాక ఈ కార్యక్రమానికి విశిష్టతను చేకూర్చిందన్నారు ఇది విశ్వవిద్యాలయ ప్రస్థానంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలకడంతో పాటు పట్టభద్రుల విజయాలను గౌరవించిన సందర్భంగా నిలిచిందన్నారు. రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము స్నాతకోత్సవ ప్రసంగం చేసి, స్మారక ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో 2020 నుంచి 2026 వరకు తమ విద్యా కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన 1,268 మంది పట్టభద్రులకు డిగ్రీలను ప్రదానం చేశారన్నారు.ఇదే సందర్భంగా రాష్ట్రపతి నెక్స్ట్ జెన్ నెట్‌వర్క్ డేటా సెంటర్, అత్యాధునిక నెక్స్ట్ జెన్ మీడియా స్టూడియోలను అధికారికంగా ప్రారంభించడం విశ్వవిద్యాలయానికి ఎంతో గౌరవప్రదమైన విషయమని ఆచార్య కోరి తెలిపారు. విద్య, సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు, అత్యుత్తమ ప్రమాణాల సాధన పట్ల సంస్థ నిబద్ధతలో ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందన్నారు. యువతను ఉద్దేశించి ఉపకులపతి మాట్లాడుతూ, "సామాజిక మాధ్యమాల్లో రీల్స్‌ను వీక్షించడంలో మునిగిపోవడం మీ సంప్రదాయ పాఠ్యపుస్తకాల అధ్యయనాన్ని మించిపోకుండా చూసుకోండి. సమగ్ర అభ్యసనకు ప్రాధాన్యాన్ని ఇవ్వడం ఎంతో ముఖ్యం. అల్గారిథమ్‌లు కొన్నిసార్లు మీ విద్యా అనుభవాన్ని ప్రభావితం చేసి, మీ ఉపాధ్యాయులు అందించే విలువైన జ్ఞానం, మార్గదర్శకత్వాన్ని మరుగునపడేలా చేయవచ్చనే విషయాన్ని గుర్తుంచుకోండి. +వఅ ౧ సభ్యులుగా మీరు +వఅ ాశ్రీజూష్ణు తరానికి ఆదర్శప్రాయులుగా నిలిచే బాధ్యతను కూడా స్వీకరించాలన్నారు డిజిటల్ సామర్థ్యాన్ని సానుభూతి, బాధ్యత, సృజనాత్మకత, నైతిక అవగాహనతో సమన్వయ పరచడం ద్వారా జెన్ ఆల్ఫా కు మార్గదర్శకత్వం వహించడంలో జెన్ జెడ్ ముఖ్యమైన పాత్ర పోషించగలదన్నారు. ముగింపులో విశ్వవిద్యాలయ అభివృద్ధికి ప్రోత్సాహం, సహకారం అందిస్తున్న ప్రధానమంత్రి, కేంద్ర విద్యాశాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి ఆచార్య కోరి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆచార్య కోరి రెండు పోర్టల్స్‌ను ప్రారంభించారు. అవి ద్వారా డిజిటల్ సాంకేతికతతో అనుసంధానమైన, విద్యార్థి స్నేహపూర్వక క్యాంపస్‌ను నిర్మించేందుకు విశ్వవిద్యాలయం ముఖ్యమైన చర్యలు చేపడుతోంది. ఈ వేదికలు అవసరమైన సేవలను సరళీకృతం చేయడం, సమాచార ప్రాప్తిని మెరుగుపరచడం, విద్యార్థుల విద్యా, పరిపాలనా, వ్యక్తిగత శ్రేయస్సుకు సంబంధించిన అవసరాలను తీర్చడం కోసం రూపొందించబడ్డాయి. నైపుణ్యాభివృద్ధి విభాగం, జన్ శిక్షణ్ సంస్థాన్--అనంతపురము సహకారంతో సమీప గ్రామాల మహిళల సాధికారత కోసం ఔట్‌రీచ్ కార్యక్రమంగా కుట్టుపని శిక్షణను నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా 51 మంది మహిళలకు శిక్షణ అందించారు. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ధ్రువపత్రాలను ఈ సందర్భంగా వారికి పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. బి. కివడే కృతజ్ఞతలు తెలిపారు.

# ఇకనైనా కూటమి పాలన మారాలి..

## రాజ్యాంగ విలువలను కాపాడాలి- ఎమ్మెల్సీ తోట హితవు

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 15:** నియంతృత్వ విధానాలకు స్వస్థి పలికి ఇకనైనా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వం పై ఉందని రాష్ట్ర సబార్డినేట్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. కూటమి ప్రభుత్వం ఇకనైనా తన వైఖరిని మార్చుకుని రాజ్యాంగ విలువలను గౌరవించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండపేటలోని వైసీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ సీనియర్ నేతలు రెడ్డి రాధాకృష్ణ, కర్రి పాపారాయుడుతో కలిసి జెండా వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తోట త్రిమూర్తులు మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు ఎందరో మహనీయులు ప్రాణాలను సైతం త్యాగం చేశారని గుర్తుచేశారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశానికి ప్రపంచంలోనే గొప్ప



రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించారని తోట పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. అయితే రాష్ట్రంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్సీ ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగాన్ని పక్కన పెట్టి 'రెడ్ బుక్'ను ప్రత్యామ్నాయ రాజ్యాంగంగా అమలు చేస్తున్నట్టుగా పాలన సాగుతోందని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి విధానాలకు చోటు ఉండకూడదన్నారు."అధికారం శాశ్వతం కాదు.. రాజ్యాంగమే శాశ్వతం" అనే విషయాన్ని పాలకులు గుర్తించాలని తోట త్రిమూర్తులు సూచించారు. ఎవరు అధికారంలో ఉన్నా ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా పాలన సాగాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకుని రాజ్యాంగ విలువలను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ టౌన్ కన్వీనర్ పిల్లి శ్రీను, మాజీ మున్సిపల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, టౌన్ బూత్ కన్వీనర్ సూరంపూడి సత్యప్రసాద్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కుడుపూడి రాంబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వల్లూరి రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పిల్లా వీరబాబు, పోతుల రాంబాబు, పలివెల భాస్కర్, యాండ్ర బుజ్జి, జిల్లా కార్యదర్శి టేకుముడి శ్రీను, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి వాసిరెడ్డి అర్జున్, జిల్లా యువజన విభాగ కార్యదర్శి టపా పుల్లేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు, వార్డు పార్టీ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ ఏజెంట్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి

**అంకుశం న్యూస్,అనంతపురం,ఆగస్టు:15:** అర్బన్ టీడీపీ,మున్సిపల్ కార్యాలయాలు, పరేడ్ మైదానం జరిగిన వేడుకల్లో పాల్గొన్న దగ్గుపాటి వికసిత్ భారత్,వికసిత్ ఆంధ్రప్రదేశ్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ముందుగా అర్బన్ టీడీపీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆ తర్వాత నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ప్రధాన గేట్ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జస్వంత్ కుమార్ తో పాటు నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.అక్కడి నుంచి పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు.అక్కడ ప్రభుత్వ శకటాల ప్రదర్శనను వీక్షించారు.మంత్రి పయ్యావులతో పాటు కలెక్టర్,ఎస్పీ,ఇతర అధికారులు,ప్రజా ప్రతినిధుల పలుకరిస్తూ చాలా సేపు అక్కడే గడిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 80ఏళ్ల స్వాతంత్ర్యం సందర్భంగా ఎంతో మంది సమరయోధుల త్యాగల ఫలితం మనకు ఈ స్వాతంత్ర్యమని మన త్రివర్ణ పతాకం ఈ రోజు దేశ వ్యాప్తంగా రెపరెపలాడుతోందంటే వారే కారణమన్నారు.అలాంటి మహానీయులను మనం ఎప్పటికీ మరువకూడదన్నారు. వారి స్ఫూర్తితోనే ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు



వెళ్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. 20ఏళ్లు వెనుకబడిన రాష్ట్రాన్ని రెండేళ్లలో సీఎం చంద్రబాబు ప్రగతి పథంలో నిలబెట్టారన్నారు.గతంలో మన రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితి ఉండేదని అందుకే రాష్ట్రానికి ఒకే రాజధాని ఉండాలని అమరావతే రాజధాని అని చట్టం చేశారన్నారు.ఇప్పటికే అమరావతిలో ఎమ్మెల్యే క్వార్టర్స్ తో పాటు అనేక నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. గోదవారి పుస్కరాల్లోగా పోలవరాన్ని పూర్తి చేసిరాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తారన్నారు.

## స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అనపర్తిలో సేవాభావుండే వ్యక్తులకు సత్కారం

### వర్తక సంఘం అధ్యక్షుడు ఆధ్వర్యంలో సేవకులను సత్కరించిన ఎమ్మెల్యే



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 15:** 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని మన అనపర్తి వర్తకసంఘం తరుపున వర్తక సంఘం కళ్యాణమండపంలో అనపర్తి పరిధిలో ఉత్తమ సేవలు అందించిన వారిలో గౌరవనీయులు నేత్ర వైద్యులు తేతలి సత్యనారాయణరెడ్డి, తేతలి నారాయణ రెడ్డి, నల్లమిల్లి ఆదిరెడ్డిలను సేవలను పురస్కారాలు అనపర్తి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, కొవ్వూరి వెంకటరామారెడ్డి ఆధ్వర్యంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతులు మీదుగా ముగ్గురు ప్రజా సేవకులనుఘనంగా సత్కరించారు.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ,పెద్దయెత్తున పాల్గొన్న మహిళలు ఎన్ డి ఏ శ్రేణులు




**అంకుశం న్యూస్,కదిరి,ఆగస్టు:15:** 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భారత దేశప్రధాని నరేంద్ర మోడీ భారతదేశ ఔన్నత్యం కోసం,దేశ భక్తి భావం ప్రతి పౌరుడిలో నింపడం కోసం హర్ ఘర్ తిరంగా ర్యాలీల రూపంలో,ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎరుగురవేసి కులం మతం వర్గం ప్రాంతం అనే తారతమ్యం లేకుండా మన దేశ ఐక్యతను చాటాలని పిలువును ఇవ్వడం జరిగింది.దేశ భక్తిని పెంపొందించే విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ హర్ ఘర్ తిరంగా ర్యాలీలు నిర్వహించి దేశ పౌరుల్లో దేశం పట్ల అంకిత భావాన్ని పెంపొందించే విధంగా నాయకులు కృషి చెయ్యాలని ఆదేశించడం జరిగింది.అందులో భాగంగానే జనసేన పార్టీ కదిరి నియోజక వర్గం ఇంచార్జీ భైరవ ప్రసాద్ గారి అధ్వర్యంలో ఎన్డీఏ కూటమి నాయకులు ,కార్యకర్తలు పెద్దఎత్తున ఆర్ అండ్ బి భవనం నుంచి అంబేద్కర్ కూడలి వరకూ హర్ ఘర్ తిరంగా పెద్దయెత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది.ప్రతి ఒక్కరూ దేశసమగ్రతకు,దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా కృషి చెయ్యాలని,దేశం కోసం ప్రాణాలను అర్పించిన త్యాగధనుల పోరాట ఫలితమే మనం నేడు సంభవిస్తున్న స్వాతంత్యం అనే స్వేచ్ఛ వాయువు అని గ్రహించి దేశం పట్ల విదేశాలను రెచ్చగొట్టే విధంగా చేస్తున్న వారి భరతం పట్టాలని కులాలు,వేరైనా మతాలు వేరైనా ప్రాంతాలు వేరైనా మనం అంతా భారతీయులం దేశ సమగ్ర అభివృద్ధికి కృషి చేసే రేపటి పౌరులం అనేలా నేటి యువత ఆలోచన చేయాల్సిన పరిస్థితి ఉందంటూ దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు భైరవ ప్రసాద్ ఎన్డీఏ కూటమి నాయకులు తెలియజేశారు.ఈ ర్యాలీలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఉత్తమ్ రెడ్డి,వెంకటేష్ ,సుదర్శన్,మైనొద్దీన్,ఇంతియాజ్,హసనాపురం చంటి,నందిశెట్టి బాబు,ఓబుల్ రెడ్డి ,జనసేన పార్టీ నాయకులు కాయల చలపతి,లక్ష్మణ కుటాల,ఇర్ఫాన్ ,మేకల చెరువు చౌదరి, పొరకల రాజేంద్ర ప్రసాద్, కె.వి రమణ, పలవర శ్రీన,రామ్మోహన్ అంజిబాబు ప్రతాప్,హరిబాబు , రఘునాథ్ కూటమి కార్యకర్తలు,మహిళలు పెద్దఎత్తున హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి



**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ ఆగస్టు 15** మండల పరిధిలోని సిద్దారంపురంలోని జడ్పీ హైస్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మాజీ జెడ్పిటిసి రామలింగారెడ్డి పాల్గొన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా , 2026సంవత్సరం లో 10వ తరగతి ఫలితాల్లో స్కూల్ లో మొదటి వచ్చిన విద్యార్థి హారిక కీ 15000/- రూపాయలు, సెకండ్ వచ్చిన ూ. మదన్ కీ 10000/- రూపాయలు మాజీ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్ప రామలింగారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తితో ముందుకు వెలుదాం

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు**

**రామగిరి మండలంలో విద్యార్థులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న సునీత**

**పేరూరు జడ్.పి, నసనకోట ఎంజెపీ గురుకుల పాఠశాల సందర్శన**





**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 15** విద్యార్థులు నిర్దేశించుకునే భవిష్యత్ లక్ష్యాలు.. మనదేశానికి ఉపయోగపడేలా ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలంలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ముందుగా వెంకటాపురంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి వేడుకలు నిర్వహించుకున్నారు. జాతీయ జెండాలను అందజేస్తూ.. స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను గురించి వారికి వివరించారు. అనంతరం జాతీయ స్థాయి స్వారో డే సందర్భంగా కాకినాడ అటవీశాఖ వారు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో వెంకటాపురం గ్రామానికి చెందిన మహేష్-గంగమ్మ కుమారుడైన యశ్వంత్ 8వ స్థానం సాధించారు. ఈనేపథ్యంలో వారు ఎమ్మెల్యే సునీతను కలవగా.. విద్యార్థితో పాటు తల్లిదండ్రులను కూడా అభినందించారు. అనంతరం రామగిరి మండలం పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు 100 మీటర్ల జాతీయ జెండాతో ఎమ్మెల్యే సునీతకు స్వాగతం పలికారు. అనంతరం ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల విద్యాధికారి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు అరవింద్, ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 2025 -26 విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలో మొదటి మూడు స్థానాలు మార్కులు సంపాదించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు తన సొంత నిధులతో నగదు బహుమతులను ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులందరికీ పెన్నులు, బుక్కులు పంపిణీ చేశారు. అనంతరం మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించి పిల్లలకు స్వయంగా తానే భోజనం వడ్డించారు. ఆ తర్వాత నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను సందర్శించారు. ఎన్.సి.సి విద్యార్థులు ఘన స్వాగతం పలుకుతూ కళాశాల ప్రాంగణంలోకి ఆహ్వానించారు. అక్కడ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం.. విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. మీ పిల్లల భవిష్యత్తు కోసమే ఇక్కడ ఈ పాఠశాల నిర్మించామని.. ఇక్కడ ఏమైనా లోపాలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కొత్తగా ఏర్పాటైన జూనియర్ కళాశాలకు అవసరమైన డ్రైనేజీ, మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పాఠశాల గదులు, వంటశాలను సందర్శించారు. విద్యార్థుల కోసం ఆమె బజ్జీలు వేశారు. విద్యార్థులకు భోజనం వడ్డిస్తూ.. తాను కూడా రుచి చూశారు. మెను ప్రకారం కచ్చితంగా విద్యార్థులకు భోజనం అందాలన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్రం వచ్చిందని.. వారిని ఎప్పటికీ మరువకూడదన్నారు. విద్యార్థులు, యువత చేతుల్లోనే మన దేశ భవిష్యత్తు ఉందని.. మీ కోసం ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తోందని.. వాటిని సద్వినియోగం చేసుకుని ముందుకెళ్లాలన్నారు. మీరు ఎంచుకునే లక్ష్యాలు మీ భవిష్యత్ కోసం మాత్రమే కాకుండా దేశానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. బాగా చదవడం, క్రమశిక్షణతో జీవించడం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించడం అనేది మనకు ప్రాథమిక సూత్రాలు కావాలన్నారు. కులం, మతం, ప్రాంతం, భాష అనే భేదాలకు అవకాశం లేకుండా మనం మెలగాలన్నారు. దేశం కోసం ఎంతో కొంత మనం సేవ చేయాలన్నది మీకు ఇప్పటి నుంచే మనసులో బలంగా నాటుకుపోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...

## మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని పని చేద్దాం

**జిల్లా ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**జాతీయ పతాకం ఎగురవేసి 80 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ జగదీష్**





**అంకుశం క్రైమ్ న్యూస్ ఆగస్టు 15** దేశం కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసిన మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమై ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. 80 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఆయన శనివారం జిల్లా ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేసి స్వీట్స్ పంచిపెట్టారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు ప్రాణాలు త్యాగం చేశారని గుర్తు చేశారు. త్యాగధనుల ఆశయాలు కొనసాగిద్దామన్నారు. దేశ భక్తి, జాతీయ సమైక్యత కోసం అహర్నిశలు పాటు పడదామన్నారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ మధు, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్ మరియు జిల్లా స్పెషల్ బ్రాంచి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దేశ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రముఖ సామాజిక వేత్త ఆకుల శ్రీనివాస్**



**అంకుశం ప్రతినిధివిజయవాడ, ఆగస్టు 15:** భారతదేశ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రముఖ సామాజికవేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం భవానిపురంలోని ఆకుల రాజేశ్వరరావు వీధిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు స్థానిక కార్మికులు, యువకుల మధ్య ఎంతో ఉత్సాహంగా, ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆకుల శ్రీనివాస్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలమైన స్వాతంత్రాన్ని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర్య ఫలాలు అందరికీ దక్కేలా కృషి చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక యువత, కార్మికులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. వందేమాతరం, భారత్ మాతాకీ జై నినాదాలతో పరిసరాలను హోరెత్తించారు. ఈ వేడుకల్లో పులి కార్తీక్,ఆత్మ మ్నురి సూర్య, ఆకుల దినేష్, నోముల వినయ్, ఘంటా కిషోర్ నాయుడు, ఎండీ కాజా, షేక్ ఫిరోజ్ ఖాన్, థోమా జోసెఫ్, హనుమంత్ నాయక్, వాసు, రవి, పవన్ నాయక్, కళ్యాణ్, కేశవ, రమణ, రాజు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబంతో సహా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సుభాష్

**నాడు ఇచ్చిన స్వాతంత్ర్యం స్ఫూర్తితో నేడు స్వర్ణాంధ్రాని నిర్మిద్దాం**

**ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వాసంశెట్టి సుభాష్**



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 15:** అమలాపురం +వీజ బాలయోగి స్టేడియం లో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. పతాకావిష్కరణ అనంతరం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ...భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాలు, ప్రాణత్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని స్వేచ్ఛా భారతదేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. దేశభక్తి, ఐక్యత, సమగ్రాభివృద్ధి అనే స్ఫూర్తితో ముందుకు సాగుతూ అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రజల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సాధికారత, రైతుల అభ్యున్నతి, కార్మికుల సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్తోందని ఈ స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషం, సౌభాగ్యం నింపాలని, దేశం మరింత బలంగా, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆకాంక్షించారు.

## విద్యార్థుల్లో దేశభక్తి,దేశసేవా స్ఫూర్తి పెంపొందాలి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్





**అంకుశం న్యూస్,కదిరి,ఆగస్టు:15:** కదిరి పట్టణంలోని ఎస్టీఎస్ఎన్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి,విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ,దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీ తంగెళ్ల ఉదయ్



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 15:** దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించిన ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎందరో త్యాగాలు, సేవలు, దేశభక్తి భావాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## సాఫ్ట్‌బాల్ క్రీడలో అత్యుత్తమ ప్రతిభ: అక్షయ్ సాగర్‌కు 'బెస్ట్ పెర్ఫార్మర్' అవార్డు



**రాప్తాడు, అంకుశం న్యూస్, ఆగస్టు 15** సాఫ్ట్‌బాల్ క్రీడలో విశేష ప్రతిభ కనబరిచిన బుడగల అక్షయ్ సాగర్ 'బెస్ట్ పెర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2025-2026' అవార్డును అందుకున్నారు. కాకినాడ సమీపంలోని సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో శనివారం ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో, వర్సిటీ ప్రో-ఛాన్సలర్ సతీష్ రెడ్డి చేతుల మీదుగా అక్షయ్ సాగర్ ఈ జ్ఞాపికను స్వీకరించారు. అనంతపురం జిల్లా రాప్తాడు విశాలాంధ్ర సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్, కీర్తిశేషులు ఉమాదేవి దంపతుల కుమారుడైన అక్షయ్ సాగర్ సాధించిన ఈ విజయం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, యూనివర్సిటీ యాజమాన్యం అక్షయ్ తండ్రి శ్రీనివాస్‌ను వేదికపై శాలువాతో ఘనంగా సన్మానించింది. క్రీడల్లో విద్యార్థులు రాణించేలా తల్లిదండ్రులు ఇచ్చే ప్రోత్సాహం ఎంతో అభినందనీయమని ప్రో ఛాన్స్ లర్ సతీష్ రెడ్డి కొనియాడారు. ?క్రీడల్లో రాణిస్తూ కళాశాలకు, రాప్తాడు ప్రాంతానికి మంచి పేరు తెస్తున్న అక్షయ్ సాగర్‌ను వర్సిటీ అధ్యాపకులు, తోటి విద్యార్థులు, స్థానిక ప్రముఖులు, ప్రజలు అభినందించారు.

## పుట్టపర్తిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు జాతీయ జెండా ఆవిష్కరించిన మంత్రి సవితమ్మ






**అంకుశం న్యూస్,పుట్టపర్తి,ఆగస్టు:15:** పుట్టపర్తి పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శనివారం 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం మంత్రి సవితమ్మ జిల్లా అభివృద్ధి పథాన్ని చదివి వినిపించారు.జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు,వివిధ రంగాల్లో సాధిస్తున్న ప్రగతి,భవిష్యత్‌లో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆమె వివరించారు.తదుపరి పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి తిలకించారు.వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలను సందర్శించి,ఆయా శాఖల ప్రగతికి సంబంధించిన ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు.వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులు,సిబ్బందిని మంత్రి అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న అధికారులను,సిబ్బందిని ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,అడిషనల్ ఎస్పీ అంకిత సురాన్ మహావీర్ , జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,ఆర్డీఓ సువర్ణ,జిల్లా అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పాలనలో సేవలకు జిల్లాలో రాప్తాడుకు గుర్తింపు ఎంపీడీవో విజయలక్ష్మికి 'ఉత్తమ సేవా' పురస్కారం



**రాప్తాడు, అంకుశం న్యూస్ ఆగస్టు 15** పాలనలో దక్షత, మండల అభివృద్ధిలో విశేష సేవలు అందించిన రాప్తాడు బి. విజయలక్ష్మి జిల్లా స్థాయి 'ఉత్తమ సేవా పురస్కారాన్ని' అందుకున్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాప్తాడు మండలంలో చేపట్టిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మరియు పాలనాపరమైన సేవల్లో చూపిన ప్రతిభకు గాను రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా ఆమె ఈ ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు.